



సిఐటియు నాయకుడికి నోటీసు అందజేస్తున్న కానిస్టేబుల్

ప్రజల ముంగిట పాలన

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్



జెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్, కలెక్టర్ విజయ్‌రామరాజు, ఎస్‌పి అన్బురాజన్

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముంగిటకు పాలన తీసుకువచ్చిందని జిలా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మంగళవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రజలకు సందేశం ఇస్తూ గ్రామ వార్డు వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలు సేవలు సకాలంలో అందుతున్నాయని పేర్కొన్నారు. స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతున్నాయని చెప్పారు. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. పారిశ్రామిక మౌలిక వసతులు, సదుపాయాల కల్పనలో శ్రద్ధ వహిస్తున్నామన్నారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పని కల్పిస్తున్నామని చెప్పారు. రాజాధికా అమృత్ మహోత్సవంలో భాగంగా ఉపాధి హామీ, వాటర్ షెడ్ డెవలప్మెంట్, నీటిపారుదల అటవీ శాఖ ద్వారా జిల్లాలో 91 చెరువులను పునరుద్ధరించడం ద్వారా వైఎస్ఆర్ జిల్లా రాష్ట్రంలో ఐదవ స్థానంలో ఉందని పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాపు నేస్తం ద్వారా కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులాలకు చెందిన మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూతనిస్తున్నామని తెలిపారు. జిల్లాలో సొంత మగ్గమున్న చేనేత కుటుంబానికి రూ.24వేలు ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. వైఎస్ఆర్ వాహన మిత్ర ద్వారా డ్రైవర్ కం ఓనర్ కు రూ. పదివేల చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి నాడు- నేడు ఫేస్- 2 లో భాగంగా కడప నగరపాలక సంస్థ పరిధిలో 89 స్కూల్స్ ఎంపిక చేశామని పేర్కొన్నారు. పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పబ్లిక్ టాయిలెట్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తున్నామని చెప్పారు. పాడా నిధులతో పులివెందులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రాజెక్టులలో నీటి నిల్వలు ఉన్నాయని పేర్కొన్నారు. రైతులకు అనేక పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో గర్భవతులకు, బాలింతలకు, చిన్నారులకు పోషక విలువలతో కూడిన పౌష్టిక ఆహార కిట్టును అందజేస్తున్నామని చెప్పారు. వైయస్సార్ కళ్యాణమస్తు షాదీ తోఫా ద్వారా బాల్య వివాహాలను అరికట్టేందుకు చదువును ప్రోత్సహించేందుకు పదవ తరగతి నిబంధన అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ విజయరామరాజు, ఎస్పీ అనుబురాజన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



77వ స్వాతంత్ర్య దినోత్సవ సభలో ప్రసంగిస్తున్న మంత్రి సురేష్



ఆకట్టుకున్న చిరుధాన్యాల శకటం



స్టాల్స్‌ను పరిశీలిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్



జాగిలం నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి

విద్యుత్ కార్మికులు, నాయకులకు నోటీసులు

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యుత్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ జెఎసి తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తుంది. నాయకులు కార్మికులు జిల్లా దాటి వెళ్లకుండా పోలీసుల ద్వారా నోటీసులను జారీ చేస్తోంది. కడప జిల్లాలో డిస్కమ్ అధ్యక్షులు ఎం. శివ శంకర్, మీటర్ రీడర్స్ యూనియన్ అధ్యక్షులు ఓబులేసు, ప్రొద్దుటూరు డివిజన్ కార్యదర్శి నాగరత్నాచారి, కోడూరు కు చెందిన పుల్లయ్య, బద్వేల్ చెందిన శ్రీనివాసులు, సురేష్, హరి, మణి, నాగేష్‌గౌడ్, రామసిద్దారెడ్డి పలువురు కార్మికులకు నోటీసులు జారీ చేశారు.



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఇన్‌ఛార్జి మంత్రికి సిఐటియు వినతి

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, మున్సిపల్‌శాఖ మంత్రి సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఆందోళనలు చేసినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఇంజినీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమీస్కిల్డ్ వేతనాలు అమలు చేయాలని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆందోళనలో తీవ్రతరం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్మికులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు.



స్వాతంత్ర్య వేడుకల్లో మాట్లాడుతున్న ఆరీఫుల్లా

స్వాతంత్ర్యం లేదనడానికి మణిపూర్ సంఘటనే నిదర్శనం

ప్రజాశక్తి- కడప అర్బన్

దేశంలో స్వాతంత్ర్యం లేదనడానికి మణిపూర్ సంఘటన నిదర్శనమని, 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడంలో సంతోషం కన్నా ఆవేదన కలిగిస్తుందని, దేశంలోని కొన్ని రాష్ట్రాలు స్వేచ్ఛలేకుండా జీవిస్తున్నారని, వారికి స్వేచ్ఛా స్వాతంత్ర్యముతో జీవించ కలిగేలా కేంద్రం సుపరిపాలన అందించాలని, షా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ బుచ్చుర్ అరిపుల్లా ఆవేదన వ్యక్తంచేశారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని గుంటూరు జిల్లా మంగళగిరిలో మువ్వెన్నల జెండా ఎగురవేసి వందనం చేశారు. మణిపూర్ సంఘటన జరిగి నాలుగు నెలలు గడుస్తున్నా ఆ ప్రాంతంలో సాధారణ పరిస్థితులు కన్పించడం లేదని తెలిపారు. పక్క రాష్ట్రాలు అల్లకల్లోలంగా ఉంటే ఇక్కడ మనం వేడుకలు నిర్వహించుకుంటున్నామన్నారు. దేశంలో కుల, మత ద్వేషాలు పెచ్చుమీరాయని, దేశ సమగ్రతకు, సౌభ్రాతృత్వానికి మంచిది కాదని అన్నారు. కేంద్రం మణిపూర్ లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా చర్యలు చేపట్టాలని, అపుడే స్వాతంత్రానికి అర్థం, పరమార్థం అన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలందించిన అధికారులకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రశంసా పత్రాలు అందజేశారు. మంగళవారం పోలీస్‌పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్, ఎస్‌పి, జెసితోపాటు జిల్లాలోని అధికారులు పాల్గొన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి.



మంత్రి నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న డిఆర్‌ఒ

ప్రశంసా పత్రం అందుకుంటున్న జిఎన్‌ఎస్ఎస్ ఎస్ఇ మల్లికార్జునరెడ్డి

ప్రశంసా పత్రం అందుకుంటున్న కమిషనర్



కెఎస్ఆర్ఎం కళాశాలలో జెండా వందనం చేస్తున్న యాజమాన్యం



ఇంటాక్ ఆధ్వర్యంలో జెండావందనం చేస్తున్న సభ్యులు

ఇడుపులపాయ సర్పంచుగా నాగమ్మ ఏకగ్రీవం

ప్రజాశక్తి - వేంపల్లె



మండలంలోని ఇడుపులపాయ గ్రామ పంచాయతీ సర్పంచుగా మారుతీ నగర్‌కు చెందిన తుమ్మలూరు నాగమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సోమశేఖర్ రెడ్డి ప్రకటించారు. అదే పంచాయతీలోని 1వ వార్డు సభ్యుడిగా కోలా శ్రీరాములు ఎన్నిక కాగా, టి.వెలమవారిపల్లె 3వ వార్డు సభ్యురాలిగా దొంతిరెడ్డి సుజాత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు.



విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి



పోలీస్‌పెరెడ్ గ్రౌండ్‌లో విన్యాసం చేస్తున్న జాగిలం



ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న మంత్రి సురేష్, జడ్‌పి చైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి, ప్రజాశక్తి సిబ్బంది

రక్తదానానికి యువత ముందుకు రావాలి

ప్రజాశక్తి - ఖాజీపేట


డిఎల్ రవీంద్రారెడ్డికి స్వాగతం పలుకుతున్న యువత

రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మైదుకూరు రోడ్డులోని నరసింహా డయాగ్నస్టిక్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎల్ మాట్లాడుతూ.. రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆపత్కాల సమయంలో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో డయాగ్నస్టిక్ నిర్వాహకుడు నరసింహ, శివకుమార్‌రెడ్డి, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎల్‌ను నిర్వాహకులు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.

లక్ష్మీపేటలో 'నాభూమి-నాదేశం'

ప్రజాశక్తి - చాపాడు

నా భూమి - నా దేశం కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం శిలాఫలకాన్ని ఏర్పాటు చేసి మెక్కలు నాటారు. ఎంపిపి టి.లక్షుమయ్య, ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, ఇఒపిఆర్‌డి రాధాకృష్ణవేణి, ఉపాధి ఎపిఒ రాధాకృష్ణవేణి, చాపాడు, లక్ష్మీపేట గ్రామాల్లో శిలాఫలకాలను ఆవిష్కరించి, మెక్కలు నాటారు. ప్రతిజ్ఞ, జండా వందనం, మట్టి నమూనా సేకరించి మండలానికి చేర్చారు. కార్యక్రమంలో ఉపాధి ఇసి ప్రియాంక, లక్ష్మీపేట నారాయణరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ అత్యుత్తమ ప్రదర్శనను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, కలెక్టర్ విజయ్‌రామరాజు అభినందించారు. 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కడపలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు కుమారి షేక్ అసీఫా, కుమారి హఫ్సా అస్రా జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ విశేష ప్రతిభా పురస్కారం అందుకున్నారు. విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం వహించిన స్కూల్ సైన్స్ టీచర్ ప్రశాంత్‌కు సైతం కలెక్టర్ ప్రశంసాపత్రాలను అందజేశారు. విద్యార్థుల ప్రతిభను సిబ్బంది అభినందించారు.

జిల్లా స్థాయిలో రెయిన్‌బో పాఠశాలకు మొదటి బహుమతి

ఖాజీపేట : స్థానిక మైదుకూరు రోడ్డులోని రెయిన్‌బో పాఠశాలకు చెందిన విద్యార్థి లక్ష్మీప్రశాంతి జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించారు. ఇటీవల జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లాస్థాయి ఎలక్యూటిషన్ పోటీలు నిర్వహించారు. ఇందులో లక్ష్మీ ప్రశాంతి ప్రథమ బహుమతి గెలుపొందారు. మంగళవారం జిల్లా పరేట్ మైదానంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమలపు సురేష్, కలెక్టర్ విజయ్‌రామరాజు చేతుల మీదుగా ప్రథమ బహుమతి అందుకున్నట్లు కరస్పాండెంట్ తవ్వా సుధాకర్‌రెడ్డి తెలిపారు. తమ పాఠశాల విద్యార్థిని జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించడం గర్వకారణంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

ప్రజాశక్తి - ముద్దనూరు

మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు గత పది పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరిచి మొదటి, రెండు, మూడు స్థానాల్లో నిలిచిన వారికి దాతలు నగదు ప్రోత్సాహక బహుమతి వితరణ చేశారు. పాఠశాల పూర్వపు విద్యార్థి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి అవార్డు కమిటీ రూ.24వేలు, డాక్టర్ రామమునిరెడ్డి సతీమణి లక్ష్మీ దేవమ్మ జ్ఞాపకార్థం రూ.15వేలు, మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి చెల్లెలు సువర్ణలక్ష్మి జ్ఞాపకార్థం రూ.3,700, విశ్రాంత ప్రాధానోపాధ్యాయులు మనోహర్‌రెడ్డి రూ.2,500 వితరణ చేశారు. ముద్దనూరు కెనరా బ్యాంకు మేనేజర్ కృష్ణారెడ్డి 6,7 తరగతులకు చెందిన ఎస్సీ, ఎస్టీ బాలికలకు రూ.20వేలు వితరణ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు రాజబాబు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవరెడ్డి, రామ సుబ్బమ్మ పాల్గొన్నారు.

పాలకుల నిర్లక్ష్యంతో చేనేతకు కష్టాలు

జమ్మలమడుగు రూరల్ : స్వాతంత్ర్యం వచ్చి దేశానికి 77 ఏళ్లు పాలకుల నిర్లక్ష్యంతో చేనేతలకు కష్టాల కడగండ్లు మిగిలాయని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరణాల శివనారాయణ తెలిపారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేనేత కష్టాలు ప్రభుత్వాల నిర్లక్ష్యంపై నల్లబ్యాడ్జిలతో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ నాడు స్వాతంత్ర్య పోరాట సంగ్రామంలో నులు వస్త్రాలపై బ్రిటీష్ పాలకులు పన్నులకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు చేసిన చరిత్ర అన్నారు. గాంధీజీ కూడా నులు వస్త్రాలు ప్రోత్సహించి పోరాటాలు చేసిన పరిస్థితి ఆనాడు అన్నారు. కానీ నేడు స్వాతంత్ర్యం వచ్చాక ఇన్ని సంవత్సరాలు కాలంలో నేతన్నల పరిస్థితి, వారి జీవితాల్లో మార్పులు రాలేదన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మరింత దారుణంగా చేనేత కార్మికులపై వ్యవహరిస్తుందన్నారు. ఘనమైన చరిత్ర కలిగిన చేనేతను ఆదుకోవాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో చేనేత సంఘం నాయకులు సంజీవ రాయుడు, మోహన్, నాయకులు కృష్ణారెడ్డి, మున్నా, స్వామి పాల్గొన్నారు.

బిజెపిని గద్దె దించేందుకు సిద్ధం కావాలి : పిసిసి

వేంపల్లె : కేంద్రంలో పెత్తనం సాగిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో భారత స్వాతంత్ర్య ఉద్యమం మహోజ్వల ఘట్టమన్నారు. అహింస పద్ధతి సాగిన ఉద్యమం అన్నారు. స్వతంత్ర్యం వచ్చే నాటికి బిజెపి, ఆర్ఎస్ఎస్ పుట్టలేదన్నారు. బిజెపి చేతిలో కీలుబొమ్మలుగా వ్యవహరిస్తున్న టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు కూడా లేవన్నారు. స్వతంత్ర్యం విలువ ఆ పార్టీలకు తెలియదని తెలిపారు. జవహర్ లాల్ నెహ్రూ, శాస్త్రీ, ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ, పివి నరసింహారావు వంటి కాంగ్రెస్ నాయకులు, వాజ్‌పేయి లాంటి రాజనీతిజ్ఞుడు కృషి వల్ల నేడు భారత్ అగ్ర దేశాల సరసన నిలిచిందని చెప్పారు. నేడు కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి పాలనలో రాజ్యాంగ పునాదులు కదులుతున్నట్లు విమర్శించారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వల్ల రాజ్యాంగం ప్రమాదంలో పడిందన్నారు. గాంధీ వారసులకు, గాడ్సే వారసులకు మధ్య సైద్ధాంతిక పోరాటం జరుగుతోందన్నారు. అందువల్ల మరో స్వాతంత్ర్య పోరాటానికి దేశ ప్రజలు సిద్ధం కావాలని కోరారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ధృవకుమార్‌రెడ్డి, ఉత్తన్న, రామకృష్ణ, నరసింహారెడ్డి, బద్రి, వేమయ్య, బాలం సుబ్బరాయుడు, అమర్, రాఘవయ్య, రవి, శివ పాల్గొన్నారు.

జోరుగా మద్యం విక్రయాలు

కొండాపురం : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎలాంటి మద్యం విక్రయాలు జరగకూడదని అధికారులు ఉత్తర్వులు ఉన్నప్పటికీ బెల్ట్ షాపుల నిర్వాహకులు మాత్రం ఈ నిబంధనలు పాటించకుండా అధిక ధరలతో (ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ.100పైగా) మద్యం విక్రయాలు జోరుగా సాగాయి. ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికీ వారు పట్టించుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

పాఠశాలకు శుద్ధి నీటి ప్లాంట్ వితరణ

చాపాడు : లక్ష్మీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుద్ధినీటి ప్లాంటును పాఠశాల పూర్వ విద్యార్థులు వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ మాట్లాడుతూ పాఠశాలలో 1991-92లో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు, ఎన్ఆర్ఐ ద్వార్శల కొండారెడ్డి ఆర్థికసాయంతో శుద్ధినీటి ప్లాంట్‌ను ఏర్పాటు చేశారన్నారు. గ్రామానికి రూ.20 లక్షలతో వివిధ రకాల సేవా కార్యక్రమాలు పూర్వ విద్యార్థి చేపట్టాడని కొనియాడారు. ఈ సందర్భంగా కొండారెడ్డి తండ్రి చేతుల మీదుగా శుద్ధినీటి పరికరాలను ప్రారంభించి ఘనంగా సన్మానించారు. పాఠశాలలో గత ఏడాది పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు (528) సాధించిన ఈశ్వర్‌కు పాఠశాలకు చెందిన సోషల్ ఉపాధ్యాయులు విజయ రూ.2వేలు నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాది కొండారెడ్డి, రైతు సలహా మండలి సభ్యులు కర్నాటి నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త వెంకటసుబ్బారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు


తొగటవీరక్షత్రీయ కార్యాలయంలో..


జెండా ఆవిష్కరణలో మాట్లాడుతున్న లెక్కల కొండారెడ్డి


సికె దిన్నె ఎంపిడిఒ కార్యాలయంలో..


సైనిక వేషధారణలో గురుకుల్‌పీఠ్ విద్యార్థులు

ప్రజాశక్తి - కడప సిటీ

నగరంలోని మృతుంజయకుంట తొగటవీరక్షత్రీయ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయం వద్ద 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తొగటవీర క్షత్రీయ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ, కళ్యాసుధాకర్, జిల్లా అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా ప్రధాన కార్యదర్శి బందా శంకర్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు కార్యక్రమంలో నగరం వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా నరసింహరావు, నగర కోశాధికారి టేకూరి సుదర్శన్, గౌరవాధ్యక్షులు ఉమ్మడి శెట్టి సుబ్రమణ్యం, పల్లా బాలచౌడన్న, గోవిందు వెంకటరమణ, వెలిగండ్ల సుబ్బరాయుడు, దోండ్ల వెంకటరమణ, సంఘం సభ్యులు సుంకర శివశంకర్, కురకూటీ వెకట సుబ్బన్న టేకూరి పుష్పాంగధ, సాన లక్ష్మీ నారాయణ, గుండ్లపల్లె ఆంజనేయులు, బోళీశెట్టి సుబ్బయ్య, అంజనేయులు సంఘం నాయకులు పాల్గొన్నారు. **బిసి భవన్‌లో..** 77వ స్వసంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాత రిమ్స్‌లోని బిసి


కడప కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

కార్యాలయంలో జాతీయ జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు నాగయ్య, కడప మార్కెట్ చెర్మన్ బంగారు గంగాదేవి, .జిల్లా వర్కగ్ ప్రసిడెంట్ గోవింద్ నాగరాజు, ఉపాధ్యక్షులు కాలే సుధాకర్, సుంకేసుల ఖాదర్ బాషా, పస్తం అంజి,యువజన జిల్లా అధ్యక్షులు సిఆర్ఐ సునీల్, గంగయ్య, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, తోరివేముల జయశ్రీ జింక జయలక్ష్మి , షేక్ బిబిచాన్ పాల్గొన్నారు. **కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో..** 77వ స్వాతంత్ర


జమ్మలమడుగులో సిపిఎం ఆధ్వర్యంలో జెండా వందనం

దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతమ్‌రెడ్డి అధ్యక్షతన జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెంకట్రామిరెడ్డి, చీకటి చార్లెస్, కొపూరు శ్రీనివాసులు, జిల్లా నాయకులు చెప్పలి పుల్లయ్య, కుళ్లాయప్ప, మధు రెడ్డి,మామిళ్ళ బాబు, ఖాదర్ ఖాన్, నగర నాయకులు ఆనందు, లావణ్య ,ఆసిఫ్ ఖాన్ పాల్గొన్నారు. **జిల్లా స్పోర్ట్స్ స్టేడియంలో** స్టెప్ సిఇఒ సి. సాయి గ్రేస్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కార్ర్యమంలో క్రీడాకారులు, వాకర్స్, డిఎస్ఎ చీఫ్ కోచ్ అమృతరాజ్, కోచ్‌లు, స్టెప్ సిబ్బంది పాల్గొన్నారు. **ఒంటిమిట్ట :** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. తహశీల్దార్ మాధవిలత తమ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. డిప్యూటీ ఎంపిడిఒ రంగయ్య, సిఐ కార్యాలయంలో సిఐ పురుషోత్తం రాజు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మధుసూదన్‌రావు జెండా వందనం చేశారు. **బి. కోడూరు :** మండల కేంద్రమైన అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ వినీత్ రాజు, డాక్టర్ .వినయ్ కుమార్ ఆరోగ్య సిబ్బంది, మండల తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ విద్యాసాగర్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి ఎఒ రమణయ్య, గోవిందయ్యపల్లి జడ్‌పి హెచ్ స్కూల్ హెచ్‌ఎం పుల్లయ్య, అన్ని ప్రభుత్వ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. **చింతకొమ్మదిన్నె :** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో మువ్వెన్నల జెండా ఎగురవేశారు. ఎంపిడిఒ కార్యాలయంలో జడ్‌పిటిసి నరేన్‌రెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నారాయణరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాఘవేంద్ర, ఎస్ఐ అరుణ్‌రెడ్డి, అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో డాక్టర్ సుధాకర్‌రెడ్డి, భారత్ ఇంజినీరింగ్ కళాశాలలో కరస్పాండెంట్ ఫరూక్ అహ్మద్, కెవికెలో డాక్టర్ వీరయ్య ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవి కుమార్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, నాయకులు గూడా ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసురెడ్డి, శ్రీరాములు రెడ్డి, వెంకట్ రెడ్డి, స్థానిక పంచాయతీ సెక్రెటరీ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక భగత్ సింగ్ నగర్‌లో దిన్నెపాటి బసిరెడ్డి వికాస్ స్కూల్‌లో 76వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కరస్పాండెంట్ బసిరెడ్డి త్రివర్ణ ప్రతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పిల్లలకు చిత్రలేఖన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. **వల్లూరు :** మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పెద్ద ఓబన్న జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో ఎఎస్ఐ మోహన్‌రావు, హెడ్ కానిస్టేబుల్ కె మధుసూదన రాజు, ఓబుల్ రెడ్డి, నాగార్జున, ప్రసాద్ రాజు, నాగరాజు పాల్గొన్నారు. **కలసపాడు :** స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 77వ స్వతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల వ్యవస్థపకులు చిత్త బాల్రెడ్డి సతీమణి చిత్త జయమ్మ, కరెస్పాండెంట్ చిత్తా రాజశేఖర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్త ప్రభావతి హాజరై పతాకావిష్కరణ చేశారు. అనంతరం జాతీయ సమైక్యత భావంలో భాగంగా భగవద్గీత, ఖురాన్, బైబిల్, మొదలగు అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన, వ్యక్తిత్వ పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలతో విద్యార్థులు ప్రజలను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల పిఇటిలు ఎం. ప్రసాద్‌రావు, కోమల మేరీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** స్థానిక రాణి తిరుమలదేవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ టి.చంద్రశేఖరరెడ్డి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ తరునేందు శేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వర్‌రెడ్డి, సుబ్బరాయుడు, సరితరెడ్డి, రాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.ప్రొద్దుటూరు టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో టిబి రోడ్డులోని తన కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు. **సింహాద్రిపురం :** మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి అరుణ, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ మహబూబ్ బాషా, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రోషన్, మార్కెట్ యార్డ్ కార్యాలయంలో చైర్మన్


సాయిబాబా పాఠశాలలో ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ

రామ్మోహన్‌రెడ్డి, వివేకానంద పాఠశాలలో ప్రిన్సిపల్ ఖాదర్‌బాషా, కరస్పాండెంట జాఫర్ జెండాను ఎవరు వేశారు. ఇందిరానగర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రామ్మోహన్‌రెడ్డి జెండా వందనం చేశారు. ఎంపిడిఒ కృష్ణమూర్తి, మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి శివ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు **పెద్దముడియం :** ఎంపిడిఒ వెంకటరమణ సమక్షంలో విద్యార్థులతో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. **ముద్దనూరు :** 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలు, పోలీస్‌స్టేషన్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయ పతాకం ఎగురవేసి జెండా వందనం చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలు, చిన్నారులు వివిధ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో అలరించారు. **వేంపల్లె :** వేంపల్లె మండల వ్యాప్తంగా మంగళవారం జాతీయ జెండా రెపరెప లాడింది. మార్కస్ మదరసాలో మదరసా కమిటీ అధ్యక్షులు షెక్షావలి, ఆసీఫ్, రఫీ జెండా ఎగుర వేశారు. పోలీసుస్టేషన్‌లో సిఐ వెంకటేశ్వర్లు, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి లక్ష్మి గాయత్రి, దారుల్ ఉల్మ్ మదరసా, గ్రామ పంచాయతీ, ఉర్దూ, బాలుర పాఠశాలల్లో సర్పంచు రాచినేని శ్రీనివాసులు, ఉషాకిరణ్ పాఠశాలో కరస్పాండెంట్ రమణారెడ్డి, శ్రీచైతన్య పాఠశాలలో చక్రపాణిరెడ్డి, ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటిలో డైరెక్టర్ సంధ్యారాణి, నారాయణ పాఠశాలలో కరస్పాండెంట్ నారాయణరెడ్డి, స్వామి వివేకానంద పాఠశాలలో కరస్పాండెంట్ రామాంజనేయురెడ్డి, వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు, వికాష్ పాఠశాలలో పాఠశాల వ్యవస్థాపకుడు నజీర్‌బాషా, లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, ముబీనా, ప్రభుత్వ బాలికల పాఠశాలలో కెనరా బ్యాంకు మేనేజర్ మనోజ్ కుమార్, కుమ్మరాంపల్లె పాఠశాలలో సర్పంచు మునేష్, ఎస్సీ బాలుర వసతిగృహంలో ఎంపిపి లక్ష్మి గాయత్రి, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, బిసి బాలికల వసతిగృహంలో మాజీ సర్పంచు సుబ్బారెడ్డి, టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ రామమునిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు. విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నాగన్న, హాస్టల్ వార్డెన్ మాణిక్యరావు పాల్గొన్నారు. **చాపాడు :** 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో ఎంపిపి లక్ష్మమయ్య జెండాను ఆవిష్కరించారు. ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, ఎంఇఒ రవిశంకర్, ఎఒ రామానుజం, ఇఒపిఆర్‌డి రాధాకృష్ణ వేణి పాల్గొన్నారు. తహశీల్దార్ సుభాని తన కార్యాలయంలో, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మైనుద్దీన్ జెండా వందనం చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రమీల, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, సర్వేయర్ సాయిలత, విఆర్ఒలు, సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు జండా వందనం చేసి వివిధ రకాల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మైదుకూరులో మేధా విద్యా సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వెయ్యి అడుగుల త్రివర్ణ పతాకాన్ని ఊరేగించారు. మేధా జూనియర్ కళాశాల నుండి మేధా డిఫెన్స్ అకాడమీ వరకు వందలాది మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. శకటంపై భరతమాత, స్వాతంత్ర సమరయోధుల వేషాలతో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. మేధా డిఫెన్స్ అకాడమీలో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిథిగా రిటైర్డ్ కల్నల్ కందనూరు గోపి, మేధా విద్యా సంస్థల చైర్మన్ చెన్నంశెట్టి నరసింహులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **జమ్మలమడుగు :** మహనీయులు త్యాగాలు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, వైస్ చైర్మన్ పోరెడ్డి రామలక్ష్మమ్మ, మంగదొడ్డి సింగరయ్య, మున్సిపల్ కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, డైరెక్టర్ మార్బుల్ శీను, సచివాలయ ఉద్యోగులు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు. **బ్రహ్మంగారిమఠం :** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాఠశాల వద్ద నుండి అయిదురోడ్ల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహంచారు. స్వాతంత్ర్య


స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో..

అమరవీరుల చిత్రపటాలకు అడిషనల్ ఎంఇఒ జి.వెంకటేశ్వర్లుతో పూలమాల వేయించి నివాళులర్పించారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు, రాజశేఖర్, అజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, బాల గుర్రయ్య, మండల నాయకులు దేవా, అరవింద్, సందీప్, జగదీష్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. **లింగాల :** స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలో జాతీయ జెండా రెపరెపలాడింది. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి రమాదేవి, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎస్ఐ రిషికేశవరెడ్డి, జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాల, జడ్పీహెచ్ఎస్ స్కూల్ సచివాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఉత్తమ సేవలందించిన ఎంపిడిఒ సురేంద్రనాథ్ కడపలో మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, కలెక్టర్ విజయ్‌రామరాజు, జడ్పీ సిఇఒ సుధాకర్, చైర్మన్ అవార్డు ఇచ్చారు. **జమ్మలమడుగు రూరల్ :** స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి వి. శివనారాయణ అన్నారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద ఆటో స్టాండులో సిపిఎం పట్టణ కార్యదర్శి వీరణాల శివనారాయణ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, పాములేటి, మున్నా, నాగేశ్వరరెడ్డి, రాజేష్ పాల్గొన్నారు. **చక్రాయపేట :** చక్రాయపేటలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వినోద్‌కుమార్ జండా ఆవిష్కరణ చేశారు. వెలుగు కార్యాలయం వద్ద ఎపిఎం ఆంజనేయులు, తహశీల్దార్ కార్యాలయం వద్ద రాజసింహ నరేంద్ర, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి మాధవి బాలకృష్ణ, మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద సిఆర్పిలు కొండారెడ్డి, మోహన్ రావు, స్వర్ణలత, పారిశ్రామిక శిక్షణ కేంద్రం వద్ద ప్రిన్సిపాల్ వై. రాధాకృష్ణయ్య మువ్వన్నెల జెండా ఎగురవేశారు. వెలుగు కార్యాలయంలో నిరంతరం పనిచేసేన వారికి ఎపిఎం ఆంజనేయులు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఆదర్శ రైతులకు ప్రశంసాపత్రాలనిచ్చి వారిని ప్రోత్సహించారు. ఐటిఐలో పలు ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ రాధాకృష్ణ తెలిపారు. గండి క్షేత్రంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందారెడ్డి, చైర్మన్ పినుబోలు రాఘవేంద్ర ప్రసాద్, గండి గురుకుల పాఠశాల సురేంద్రబాబు జెండా ఆవిష్కరణ చేశారు. కడప పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గండి దేవస్థాన ప్రధాన అర్చకుడు వర్త కేసరి స్వామికి ప్రశంసాపత్రం అందుకోవోవడంతో ముకుందరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. **పులివెందుల రూరల్ :** 77 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా మంగళవారం పులివెందుల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో తొండూరు


జెండా ఆవిష్కరిస్తున్న ఎం.వివేకానందరెడ్డి

మండల ఇన్‌ఛార్జి వైయస్ మదన్‌మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప జెండా వందనం చేశారు. అనంతరం దేశ సరిహద్దులలో విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన విశ్రాంత సైనికులు శివశంకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, రాజాలు, శంకర్ నారాయణ, ప్రతాప్‌రెడ్డిలను సన్మానించారు. కార్యక్రమంలో చిన్నప్ప, వైయస్ మదన్‌మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్వోత్తమ్‌రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు పాల్గొన్నారు.


పీస్ స్కూల్ విద్యార్థులతో సయ్యద్‌గౌస్‌పీర్

పట్టణంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాను ఎగరవేశారు. మాజీ ఎమ్మెల్యే కార్యాలయంలో పురపాలక చైర్మన్ వరప్రసాద్ ఆధ్వర్యంలో జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు జాకీర్, నరసింహులు, మహేష్, నాయక్, నాయకులు, కోళ్ల భాస్కర్, సూరి, గైకేశ్వర్, మార్కెట్ యార్డ్ సూపర్వైజర్స్ రామకృష్ణ, మురళి, అరుణ్, మార్కెట్ యార్డ్ సిబ్బంది, పురపాలక వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ కోడి రమణ, మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి, అధికారులు పాల్గొన్నారు. **ప్రొద్దటూరు :** పట్టణంలో పలువురు అధికారులు, నాయకులు, పాత్రికేయులు 77వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. పుట్టపర్తి సర్కిల్‌లో 100 అడుగుల మువ్వన్నెల జెండాకు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి సెల్యూట్ చేసి ప్రసంగించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, కమిషనర్, వైసిపి నాయకులు పాల్గొన్నారు కాంగ్రెస్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి నజీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ సుబ్రహ్మణ్యంశర్మ ముఖ్య అతిధిగా ప్రసంగించారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు జిలానీబాషా పాల్గొన్నారు. ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షులు సరస్వతిరెడ్డి, కార్యదర్శి ఉషారాణి, సృజన, కళ్యాణి పాల్గొన్నారు.


చాపాడు తహశీల్దార్ కార్యాలయంలో..


జమ్మలమడుగులో జెండా ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ సుధీర్‌రెడ్డి


కలసపాడు సెయింట్ ఆంటోనీస్ పాఠశాలలో జెండా వందనం


కడప బిసి భవన్‌లో జెండావందనం చేస్తున్న నాయకులు